HICON SERIES

CLASS 2 TERM-1

# తెలుగు భారతి

## LESSON 1






*CLICK HERE TO ACTIVATE*

**LESSON**

# 1. దేశభక్తి

జి. వెంకట స్వామి



భారతదేశం మనదేశం
భారతీయులం మనమంతా
దేశ సేవే మన కర్తవ్యం
భారతమాతే మన సర్వస్వం

మమతా సమతలు
మానవ విలువలు
మన నడతలలో చూపిస్తే
మనదేశం ప్రగతి పథంలో
మున్ముందుకు పోతుంది.
మురిపాలను అందిస్తుంది.

జాతి ప్రగతికి రూపునిచ్చే
జగతి జనులకు శాంతినిచ్చే
మార్గదర్శకమైన దేశం
మరులుగొలిపే స్వర్గం
ఇదే మన భారతదేశం

దేశ ప్రజలను సేవిద్దాం
దేశమాతను పూజిద్దాం
దేశ దేశాలమనపేరు
స్థిరంగా నిలుపుదాం ॥భా॥